Reg. No. 1118 విడివత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Wednesday, 14-7-43 No. 88

రాజకీయ ఖైదీలను వదలవలెను

రాజ్యాంగ సమస్యను పరిష్కరించుటకు నూతనవిధాన మవసరము

బ్రిటిషు క్రైస్తవ మిషనరీల ప్రకటన

బొంబాయి, జూలై 13.—

భారతరాజ్యాంగ సమస్యను పరిష్కరించుటకు రాజకీయ పక్షము లన్నియు నూతన విధానము నవలంబించవలెననియు, ప్రభుత్వమువారు దౌర్జన్యకార్యములకు శిక్షింపబడని రాజకీయ ఖైదీలనందరిని వదిలివేయవలెననియు కోరుచు భారతదేశమందున్న బ్రిటిషు మిషనరీ పెద్దలనేకులు నేడొక ప్రకటన చేయుచున్నారు,

బొంబాయి, జూలై 13:—

రాజకీయ సమస్యా పరిష్కారమునకై నూతన ప్రయత్నములు గావించి రాజీ పడవలెనని భారతదేశము నందలి అన్ని పార్టీల వారిని హృదయపూర్వకముగా కోరుచు [illegible]

[illegible] ములలో జరిగిన సంఘటనలకు బాధ్యత వీరిదని గాని, వారిదని గాని నిర్ణయించుపని మాది గాదు, ఐనను, మరల సుహృద్భావమును నెల కొల్పుటకును, భారతదేశమునందలి అన్ని [illegible]

అన్ని పార్టీలవారి సమావేశం కావలెను [illegible]

బ్రిటనుపై ఆరోపణలు [illegible]

సమాలోచనపద్ధతికి స్వస్తి [illegible]

రాజ్యాంగవిధాననిర్మాణము [illegible]

యుద్ధప్రయత్నములకు తోడ్పడును [illegible]

(4 వ పేజీ చూడుడు)

పస్తున్నావుండి స్వేచ్ఛకోరుతారు బానిసలై విందు గుడువరు

అన్నింటికీ ఉత్తమమైన స్వేచ్ఛ స్వేచ్ఛగా వర్తించటమే!

పెరల్ బక్

ప్రపంచప్రఖ్యాతిగల రచయిత్రి పెరల్‌బక్‌గారు అమెరికా 'న్యూయార్కు టైమ్సు' పత్రికలో ఈక్రిందివ్యాసం వ్రాసిరి.

ఎంత పెద్ద పొరపాటునైనా, సవరించుకొని సరిచేసుకొనే క్షణం ఒకటి వస్తుంది ప్రస్తుతం మన మల్లాంటి క్షణానికి వచ్చాం. గతానికి వర్తమానాన్ని అన్వయించుకొని, మన యుద్ధాశయాల్లో మన మెంతవరకూ విఫలులమైంది తెలుసుకోవచ్చు. చతుః స్వాతంత్ర్యాలలో తప్ప, యుద్ధాశయాలు స్పష్టంగా వివరించబడలేదని అన్న గట్టి ప్రశ్నకు సమాధానం చెప్పటం కష్టం. అట్లాంటిక్ ధార్టరు ఒక్క ఐరోపాఖండానికే తప్ప ఇతరఖండాలకు వర్తించదని చర్చిల్ ప్రధాని చెప్పటంవల్ల అది అంత మన లక్ష్యంలోకి రాదగింది కాదు.

ఇక వైస్ ప్రెసిడెంటు వాలెస్‌కు తగిన అధికారం లేదు. కాబట్టి అతడు చెప్పే మాటలు, చేసే చేతలు పరస్పర విరుద్ధంగా ఉండటంచేతగాని, మాటలు కార్యరూపం దాల్చకపోవటంవల్లగాని ఆయన ప్రకటనలు పట్టించుకోదగినవి కావు. ఇక ప్రాపంచిక యుద్ధాశయాలనుగూర్చి ఎవరన్నా చెప్పినమాటలు గౌరవించాలంటే అది ఒక్క రూజ్వెల్టు అధ్యక్షుని వాక్కులే.

ఆఫ్రికా ప్రజలుగూడా ఇట్లాగే అనుకుంటున్నారంటే ఏమాత్రం సందేహం లేదు. ఈ నిర్ణయం వారి భవిష్యత్కర్తవ్యంలో ప్రతిఫలిస్తుంది. దీన్ని మార్చటానికి అనువైన వాతావరణం కలిగించక పోతే తప్ప

సింహావలోకనం :

అసలు విషయాలు ఒకసారి చర్చిద్దాం. జపాను సింగపూరునూ, తూర్పు ఇండియా దీవులను ఎదురొక్కపూర్వం వాటిని రక్షించటానికి తాను సంసిద్ధుడనని చాంగ్-కై-షేక్ ప్రకటించాడు. గాని, ఆమాట మనం విన్నా వినా పోలేదు. మన మంతా మన సర్వస్వాన్ని ఏకశత్రువైన జపానుపై ప్రయోగించాలి, అని చాంగ్‌కై-షేక్ పెరల్ హార్బరుపై జపాను దండెత్తిన రోజున చెప్పాడు. ఇక చైనా అయితే చైనాతో మనం సహదృష్టికలిగి వున్నామా? తమ రక్షణకు అవసరమైన భాగాన్నయినా తమకప్పగించ మని చైనా అడిగితే మనం వారిమాటను పెడచెవిని పెట్టితిమే! అవిధంగా వారికోర్కె ప్రకారం బర్మాలోకి వస్తే ఆ దేశాన్ని వారు రక్షించియుండేవారేమో!

కొన్ని వారాలపాటు చైనాసేనలు సరిహద్దులో ఉత్తరువుకోసం వేచివున్నాయి [illegible]

వంచమ స్వాతంత్ర్యం ?

కాసాబ్లాంకా సమావేశానంతరం చర్చిలు, రూజ్వెల్టు, ఐరోపా, జపానులపై [illegible]

చైనాకుత్సుక బిగుస్తోంది

చైనాకుత్సుకకు ఉచ్చు బిగుస్తోంది. రహదార్లకోసం వినియోగించే విమానాలకన్నే [illegible]

(4..వ పేజీ చూడుడు)

రా. సీ. క్షామనిధికి కాకినాడలో రు 2500లు

సర్ విజయా సంచార క్రమం

కాకినాడ, జూలై 14:—

నిన్న సాయంకాలం పిఠాపురం రాజా కాలేజీభవనంలో విద్యార్థులసభ జరిగింది. ఈ సభకు పెక్కువందలమంది విద్యార్థులు వచ్చారు.

రాయలసీమ కరువు నిధికి ధనము వియ్యవలెనని కోరుచు యీ సభలో సర్ విజయ గారు వుపన్యసించారు. ఈ కళాశాల విద్యా [illegible]

విద్యార్థినీ సమాజంవారు 40 రూపాయలు [illegible]

విందు [illegible]

రామచంద్రపురం ఆలమూరు

సర్ విజయ, ప్రభృతులు నేడుదయమున మోటారుకారులో కాకినాడనుంచి రామచంద్రపురం వెళ్లారు. అక్కడనుంచి ఆలమూరు వెళతారు. (స్వ. వి.)

బియల్‌గిరాడ్ వద్ద రష్యను పునరాక్రమణ

జర్మనుల ఎత్తులు విఫలమయ్యెను

లండను, జూలై 13 — మాస్కోలోని రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు :—

ఓరెలు కుర్స్క రంగంలో జర్మనులు దండయాత్ర సాగించుచున్నారు. జర్మను సేన అచట ఇంకా కేంద్రీకరింపబడు చున్నది. నిన్నటిదినము దక్షిణభాగంలో జర్మను సైన్యసంబంధ రష్యను సైనికస్థావర [illegible]

ప్రాంతంలో రష్యనులు గోల్పోయిన స్థానములను తిరిగి ఆక్రమింపగలిగిరి.

రెడ్‌స్టార్ అను రష్యనుపత్రిక యిట్లు ప్రకటించెను:— ఒక జర్మనుపటాలము ఇటీవల వెనుకకు పోయెను. కాని తిరిగి ముందుకు వచ్చి యథాపూర్వస్థానములను ఆక్రమించుకొనెను.

[illegible]

రష్యాకు అమెరికను విమానాలు [illegible]

రష్యనుల పోగొట్టుకొన్న ప్రదేశములను తిరిగి ఆక్రమించిరి [illegible]

రెగా, అగస్ట నగరాలు మిత్రసేన లాక్రమించినవి

సార్డినియాపై మిత్ర విమానదాడి

మిత్రులకు సిసిలీ ప్రజల సహకారం

లండను, జూలై 13:—

సిసిలీలో నావికాకేంద్రమగు అగస్టా నగరము, రెగూసనగరము, సారాక్యూజుకు 8 మైళ్లదూరమునందున్న ప్లారిద నగరము మిత్రసేనల వశమైనట్లు అనధికారరీత్యా వార్తలు వచ్చినవి, గాని మిత్రమండలి ప్రధాన సైనికకేంద్రము వారివార్తలను ధృవపరచలేదు.

రెగూస అగస్టనగరాలు ఆక్రమణ

రెగూస అగస్టనగరాలు మిత్రసేనల స్వాధీనమైనవని అధికార ప్రకటన గావింపబడినది.

ఇటలీసేనాని ఖయిదు

ఇటలీకోస్తా డివిజను సేనాని జెనరలు డేకర్ గారు ఖైదీగ పట్టుకోబడిరని వార్త వచ్చినది.

కటానియాలో బ్రిటిషుసేనలు

లండను, జూలై 15:—

కటానియానగర సముద్రప్రాంతాన మిత్రసేనలు దిగినవని అధికారప్రకటన గావింపబడినది.

జర్మనీ రేడియో వార్త

మిత్రసేనలు అగస్టనగరముమీదుగ కటానియావైపునకు పోవుచున్నవని జర్మనీ రేడియో ఒక వార్త ప్రకటించుటచే అగస్టనగరము మిత్రసేనల వశమైనట్లు ఊహింపవచ్చును. కాటేనియాప్రాంతాన బ్రిటిషు సేనలు కూడ దిగినవని ఆక్సిసు రేడియో వార్తలు తెలుపుచున్నవి.

ఫ్లోరిడా మిత్రసేనల వశమైనదనియు, మిత్రసేనలు అగ్రిగెంటోవైపుకు పోవుచున్నవని ఆక్సిసు రేడియో ఒకవార్త ప్రకటించినది.

శత్రుసేనల ప్రతిఘటన

ఇప్పటికి సిసిలీలో దాదాపు 500 మైళ్ల విస్తీర్ణము గల ప్రదేశము మిత్రసేనల వశమైనది. అగ్రిగెంటోనగరమువద్ద ఉభయపక్షముల సేనలకు తీవ్రపోరాటము జరుగుచున్నదని చెప్పవచ్చును. శత్రుసేనలు ఈప్రాంతమునకు అధికముగ చేర్చబడుచున్నవి. మిత్రవిమానాలు ఈ ప్రాంతముపై తీవ్రముగు దాడులు సలుపుచు శత్రువులను చీకాకుపరచుచున్నవి.

ఇటలీసేనల పరాజయం

గేలానగరానికి తూర్పుదిక్కుగ ఉభయసేనలకు దారుణమగు పోరాటము జరిగినదనియు టాంకులతో ఇటలీసేనలు మిత్రసేనలను ఎదిరించనవనియు కాని అధికముగు నష్టముతో శత్రుసేనలు తరుమగొట్టబడెననియు ఒకవార్త వచ్చినది.

విమానదాడులు

నిన్నటిదినమంతయు మిత్రవిమానదాడులు సలిపి శత్రువుకు అపారమగు నష్టము కలుగజేసినవి. శత్రుసేనలకు మోటారులారీలకు అధికముగు నష్టము కలిగినది. 12 వ తేదీ రాత్రి మెసీనా, రెగినో, సాంగియోవాని నగరాలపై బాంబులు వేయబడెను. సిసిలీలో మరికొన్ని విమానాశ్రయాలు కూడ బాంబులకు గురియయ్యెను.

మిత్రసేనలు నష్టములు గల నావలను శత్రువిమానాలు ఎదిరించినవిగాని మన విమా [illegible]

(2 వ పేజీ చూడుడు)

చైనాలో ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధివర్గం

విచీప్రభుత్వ సంబంధం వదలుకొన్నారు

చుంకింగు, జూలై 13.—

చైనాలోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులగు జీన్‌పాల్ బాన్కోరుగారు విచీప్రభుత్వంతో తమ సంబంధమును వదలుకొని, [illegible] అల్జీర్సులో ప్రతిష్ఠింపబడిన స్వతంత్ర ఫ్రెంచిప్రభుత్వ వర్గమునకు లోబడియుండుటకు అంగీకరించుచున్నవని నేడు చైనా ప్రభుత్వ విదేశాంగ కార్యాలయాధికారులకు తెలియజేసిరి. జీన్‌పాల్ బాన్కోరుగారుత్వరలోనే చైనానుండి అల్జీర్సుకు రావలసినదిగా అల్జీర్సులోని స్వతంత్ర ఫ్రెంచివర్గమువారిచే ఆహ్వానింపబడినారు. త్వరలోనే అల్జీర్సుకు పోవుచున్నారు.

ఇంగ్లాండుపై జర్మను విమానదాడి

లండను, జూలై 13:—

ఇంగ్లాండు తూర్పుకోస్తా ప్రాంతంమీద గతరాత్రి శత్రువిమానాలు దాడిజరిపి బాంబులు వేసెను. పెక్కుమంది జనులు మరణించిరి. 8 వారముల క్రిందట యీ ప్రాంతం మీద శత్రువిమానదాడి జరిగింది. తిరిగి నేడు జరిగింది.

ఒక చర్చిమీదను ఒక సినిమాహాలు మీదను కొన్ని పట్టణ భవనములమీదను ఒక షాపుమీదను బాంబులు వేసిరి. వానికి చాలా నష్టం కలిగెను. కార్మికులు నివసించే ఇండ్ల మీద బాంబులుపడి విధ్వంసమైనవి.

ఫ్రాన్సు ఉత్తరకోస్తాపై మిత్ర విమానదాడి

లండను, జూలై 13:—

ఫ్రాన్సు ఉత్తరకోస్తాలోని యంత్రాగారముల మీదను, రహదారి శకటముల మీదను సోమవారం పట్టపగలు మిత్రవిమానాలు చాలా బాంబులు వేసెను.

హాలండు కోస్తా వద్ద నిలిచియున్న నిర్మాణములను నావకొకటి జర్మనులకు చెందినదని తల్చి దానిమీదకూడా బాంబులు వేయబడెను.

సోమవారం రాత్రి బ్రిటిషు బాంబరు విమానాలు అనేకము ఇంగ్లాండుతోస్తానుదాటి పోవుచుండెను.

MATRIMONIAL

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ శు॥ త్రయోదశి 1943 సం॥ జూలై 15 గురువారం

సు॥ త్ర రా12-12 జ్యేష్ఠ మ8-36 వర్జ్యం రా 11-10 ల 12-41 కు.

శు॥ చతుర్దశి జూలై 16 శుక్రవారం

శు॥ చతు రా10-1 మూల మ 2 20 వర్జ్యం ఉ 12-49 ల 2-20 కు. దక్షిణాయన పుణ్యకాలం.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి

బుధవారము

క్రొత్త నేరాన్వేషణశాఖ

ప్రత్యేకముగ నొక్క క్రొత్త పోలీసు దళము నేర్పరుచుటకు అధికారమును కల్పించుకొనుచు భారత ప్రభుత్వమువారు రిపు డొక ఆర్డినెన్సును ప్రకటించిరి. కేంద్రప్రభుత్వశాఖలకు సంబంధించిన ఏదేని ప్రత్యేకముగు నేరమునుగాని, లేక కొన్ని తరగతుల నేరముల గాని అన్వేషించుకార్యమీ పోలీసుశాఖకు అప్పగింపబడునట. ఈ పోలీసుశాఖయందలి అధికారులు బ్రిటిషు ఇండియాయందెచటనైనను గూడ, రాష్ట్రీయ పోలీసుశాఖోద్యోగులవలెనే నేరపరిశోధనల జరుపవచ్చును.

కేంద్ర ప్రభుత్వమువా రింతవరకును నేరపరిశోధనలకు రాష్ట్రీయ పోలీసు శాఖలపై నాధారపడుచున్నారు. ఆ పద్ధతినవదలి, ప్రత్యేకముగ నిట్టి క్రొత్త నేరాన్వేషణశాఖ నేర్పరుపవలసిన అవసర మేమిటో ప్రభుత్వమువారు వెల్లడింపలేదు. ఏయే తరగతుల నేరములు ఈ ప్రత్యేకశాఖ కప్పగింపబడునో గూడ నిర్వచింపలేదు. కాని సంగ్రామారంభమునుండియు, ప్రజల నిత్యజీవితమునకు సంబంధించిన విషయములందును, వ్యాపార వ్యవహారములయందును ప్రభుత్వమువారు దినదినమువిధించుచున్న క్రొత్తక్రొత్త విధినిషేధములవలన క్రొత్త నేరముల సంఖ్యగూడ అనంతముగ హెచ్చిపోవుచున్నదను విషయము ప్రతివారికిని దెలిసినదే. ఒక్క "ఇండియా రక్షణచట్టము" క్రిందనే అసంఖ్యాకములగు నేరములు సృష్టింపబడినవి. ఉదాహరణకు, లైసెన్సు లేకుండ, కొంత పరిమితికి మించిన బియ్యమునుగాని ధాన్యమునుగాని నిలువయుంచుకొనిన నేరము, విక్రయించుట నేరము. నిలువసరకుల గురించిసరియగు వివరముల దెలుపక పోవుట నేరము. ఇవిగాక, కేంద్రప్రభుత్వశాఖలు కోట్లకొలది విలువ గలసొమ్మునువెచ్చించి ప్రతిదినమును పలురకముల వస్తుసామగ్రిని ఆయుధ పరికరములను కొనుచున్నవి. ఇట్టి సందర్భములలో అధికారులయందు లంచగొండితనము విజృంభించుటకు చాల అవకాశములు యేర్పడుచున్నవి. వీని నరికట్టుట కిట్టి శాఖ యెంతయు నవసరము.

శాంతి సమయములలో కంటె, సంగ్రామ సమయములలో లంచగొండితన మధికముగ వ్యాపించును. గత మహాసంగ్రామమున గూడ ఇట్టి నిదర్శనములు చాల గలవు 1918 లో కలకత్తాయందు శ్రీ చిత్తరంజనదాసు వాదించిన "మూనిపన్ను బోర్డు" దగా కేసు నింకను ప్రజలు మరచియుండరు. ఇటీవల అస్సాము మంత్రులలో నొకరొక సభయందు ఆహారధాన్యనిబంధనల గురించి ప్రసంగించుచు, లంచగొండితనము విరివిగ వ్యాపించియున్నదనియు, తానైనను రు 500 లంచము వచ్చుచో ఆకర్షణకు గురిగాక ఎంతకాలము నిగ్రహించుకొనగలనో చెప్పజాలననియు పల్కెను. సింహళము శాసనసభ్యులలో అర్గురపై నేటీవల లంచమును పుచ్చుకొనిరను ఆరోపణలు గావింపబడెను. దీర్ఘమగు విచారణానంతర మారోపణలు నిజమేనని ఋజువై, ఆ యార్గురు సభ్యులునుగూడ తమ పదవులకు రాజీనామాలొసగవలసి వచ్చెను. తిరువాన్కూరు సంస్థాన ప్రభుత్వము ప్రజలకు గావలసిన బియ్యపుకొనుగోలు విక్రయముల పనిని నిర్వహించుటకు నియమింపబడిన ఉద్యోగులలో కొంతమందిపై లంచగొండి నేరము లసంఖ్యాకములుగ వచ్చెను. వానిని పరిశీలించి సంస్థాన ప్రభుత్వమువారు ఒకేసారిగ నూరుమంది ఉద్యోగులపై నేరముల నారోపించి, బహిరంగ విచారణకు ఉత్తరువు గావించిరి. ఆ విచారణ ఫలితములు తెలువరకును వారిని తాత్కాలికముగ పనినుండి తొలగించిరి. భారతప్రభుత్వ శాఖలయందును రాష్ట్రీయశాఖలందును నున్న ఉద్యోగులు ఇట్టి హ్యాదయ దౌర్బల్యమున కతీతులని ఎవరును చెప్పజాలరు. కనుక, కేంద్రప్రభుత్వమువా రిట్టినేరముల నన్వేషించు కార్యమును క్రొత్తగ నియమింపబడు పోలీసుశాఖ కప్పగించుచో అధికార దుర్వినియోగమును కొంతవరకైనను అరికట్ట గల్గుదురు.

ఈ పోలీసుదళమును కేంద్రప్రభుత్వశాఖలకుమాత్రమే ఏల పరిమితమొనర్పవలెనో దెలియకున్నది. ఇండియారక్షణచట్టముక్రింద కేంద్రప్రభుత్వము కల్పించుకొనిన అధికారములలో చాలభాగము, రాష్ట్రీయప్రభుత్వపు ఉద్యోగ శాఖల ద్వారా అమలు జరుపబడుచున్నవి. వీనిలో - రాష్ట్రీయాధికారు లిపుడు చలాయించుచున్న ఆహారధాన్యముల కొనుగోలు అధికారములును, ఎగుమతి దిగుమతి విక్రయములకు అనుమతిపత్రముల నొసగు నధికారములు ముఖ్యమైనవి. ఈ రాష్ట్రమునగాని ఇతర రాష్ట్రములయందుగాని ఈ పనులకు నియమింపబడిన అధికారులందరు లంచముల ఆకర్షణకు గురిగాకుండ, నక్రమముగనే వ్యవహరించుచుండిరని చెప్పుటకు వీలులేదు. ఇట్టివిషయములలో నేరముల నారోపించి వానిని ఋజువుచేయు భారమును ప్రజలు తమంతగ తామే వహించుట అసాధ్యమగునని. కనుక పరిపాలనాయంత్రము మలిన పంకిలమైపోకుండ సంరక్షించుటకుగాను ప్రభుత్వమువారు తమంతగ తామే, లంచపు నేరాన్వేషణలను ఇట్టి ప్రత్యేక పోలీసుశాఖకు అప్పగించి, అధికారుల హెచ్చరికయుందుంచుచో ఇట్టి ప్రత్యేకశాఖ సార్థకమగును.

రేషనింగు

మేయరు అభిప్రాయం

మదరాసు, జూలై 14:—

మదరాసు మేయరు వి. తాడులింగ మొదలియారుగారు యిట్లు వ్రాస్తున్నారు:-

నేను మదరాసునగరంలో బియ్యం రేషనింగునకు అనుకూలంగా నున్నానని కొందరభిప్రాయపడుచున్నారు. అది పొరపాటు. తగినంత సరకుండి అందరికీ సరిగా పంపకం జరిగే యేర్పాటు లుండినచో రేషనింగు అనవసరమనియే నా అభిప్రాయం. రేషనింగు అమలు జరిగితే ప్రజలు ఫలితమంద నవసరం లేదని మాత్రం నేనొక సభలో చెప్పియుంటిని.

ధాన్యం ఉత్పత్తి అయ్యేచోట నుండి ప్రభుత్వంవారే సరకంతా తీసుకొని తమ గిడ్డంగులలో నుంచి మధ్యవర్తుల తోడు వ్యాపారస్థుల చిక్కులేకుండ చిల్లర వ్యాపారస్థులకు ప్రభుత్వంవారే పంచాలని నేను ప్రభుత్వంవారికి సూచించితిని. ప్రస్తుతం స్టోరు తన సభ్యులకు మాత్రం అమ్మగల్గేట్లు చేయవచ్చును.

భా. పత్రికా సంపాదకుల స్థాయిసంఘం

దేవదాసుగాంధికి అభినందనం

బొంబాయి, జూలై 13:—

భారతపత్రికల సంపాదకుల స్థాయిసంఘ సభ ఎల్లుండి 15 వ తేదీ మధ్యాహ్నం వంటి గంటకు బొంబాయిలో భారతీయవర్తక సంఘంవారి కార్యాలయభవనంలో ప్రారంభమవుతుంది. రాజప్రతినిధి కార్యసంఘ సభ్యులు సర్ సుల్తాను అహమదు గారు యీసభలో ఉపన్యసిస్తారు. వీరిఉపన్యాసం అఖిల భారతరేడియో సంఘంవారు బ్రాడుకాస్టు చేస్తారు.

సర్ సుల్తానుగారికి స్వాగతం

సర్ సుల్తాను గారు ఫ్రాంటియరు మెయిలులో యీవాళ బొంబాయి వచ్చారు. బ్రాడుకాస్టింగు కంట్రోలరు ఏ. ఎస్. బొఖారీ గారున్ను ఆల్ యిండియా రేడియో ఉద్యోగులున్ను బొంబాయి సెంట్రలు రైలు స్టేషనులో సర్ సుల్తానుగారికి స్వాగత మిచ్చారు.

పత్రికల సంపాదకులసభ కన్వీనరు జే. ఎం. సాహనీగారు కూడా ఫ్రాంటియరు మెయిలులోనే యీవాళ బొంబాయివచ్చారు. బొంబాయిలో హిందూపత్రిక కార్యాలయంలోనే సాహనీగారు కన్వీనరు కార్యాలయమును కూడా యేర్పాటుచేశారు.

చర్చనీయాంశములు

బొంబాయి ఒడంబడిక, లూయిసుఫిష్చరు గారి రచనలపై ఆంక్ష, కార్టూనుచిత్రాలను ప్రకటించుటకు స్వాతంత్ర్యం, వార్షికసభ తేదీల నిర్ణయం మొదలైన విషయాలను గురించి సభవారు ఆలోచిస్తారు. చర్చనీయాంశాల సంఖ్య చాలా హెచ్చుగానే వుంది.

దేవదాసుగారికి అభినందనాలు

అలహాబాదులో వెలువడుతున్న హిందూస్తాను టైమ్సుపత్రికకు సంపాదకులైన దేవదాసు గాంధిగారిమీద అలహాబాదు హైకోర్టులో దేవదాసు గారు కోర్టును ధిక్కరించారని కేసు చేయబడెను. ఈకేసులో హైకోర్టువారు దేవదాసుగారికి శిక్షవేశారు. దానిమీద దేవదాసుగారు లండనులో ప్రివీకౌన్సిలులో అపీలుచేశారు. దేవదాసుగారు నిర్దోషియని ప్రివీకౌన్సిలువారు తీర్పుచెప్పారు. ఇందుకు దేవదాసుగారిని అభినందిస్తు నేడు జరిగిన స్థాయిసంఘసభలో అధ్యక్షుడు శ్రీనివాసంగారొక తీర్మానములను ఉపపాదించారు. సభవారు యీ తీర్మానమును యేకగ్రీవంగా ఆమోదించారు. దేవదాసు గారు సభవారికి కృతజ్ఞతను తెలిపారు.

భారతదేశ ప్రాగ్దేశపత్రికల సంఘంవారి సభ

బొంబయి, జూలై 13:—

భారతదేశ ప్రాగ్దేశపత్రికల సంఘంవారి సభ బొంబాయి తాజమహలు హోటేలులో నిన్న దేవదాసు గాంధిగారి అధ్యక్షతక్రింద ప్రారంభమయింది. ఈ వాళ సాయంకాలముతో సభ ముగిసింది. నిన్న నేడు రెండు రోజులు మాత్రమే ఈ సభ జరిగింది.

కే. శ్రీనివాసను, హిందూ — మదరాసు. హెచ్. డబ్ల్యు. స్మిత్సు, టైమ్సుఆఫ్ ఇండియా—బొంబాయి. డబ్ల్యు. జే. బి. వాకరు, స్టేట్సుమను-కలకత్తా. ఇయాన్ స్టెపన్సు, స్టేట్సుమను-కలకత్తా. తుషార కాంతిఘోషు, అమృతబజారు-కలకత్తా. ఎన్. సి. ఘోషు, యుగాంతరు — కలకత్తా. ఏ. హెయిబ్సు, మెయిలు — మదరాసు. అమృతలాలుసేతు, జన్మభూమి — బొంబాయి. పి. ఎల్. సోంధి ట్రిబ్యూను — లాహోరు. ఎస్. ఎస్. తానక్రానికలు — బొంబాయి. ఎఫ్. డబ్ల్యు. బస్టిను, సివిలు మిలిటరీగజెటు — లాహోరు. బి. ఎన్. చోప్రా, పయినీరు-అలహాబాదు. ఆర్. ఎల్. గోయింకో, ఇండియను ఎక్సుప్రెసు-మదరాసు. సి. ఆర్. శ్రీనివాసన్, స్వదేశమిత్రను — మదరాసు.

ఎస్. సదానందు — ఫ్రీప్రెసు జర్నలు, బొంబాయి-మదరాసు. ఎస్. దాశరథుప్ప — హిందూస్థాను స్టాండర్డు. హెచ్. ఆర్. మొహరె — సంయుక్త కర్నాటక. కె. శ్రీనివాసను — దినమణి, మదరాసు. బి. ఆర్. మెహతా — లీడరు, అలహాబాదు. ఎస్. శివరావు — హిందూ, మదరాసు. ఆర్. కే. కరంజియ — బ్లిట్జు. ఆర్. కే. బాయూవాలా, సంజవర్తమాన్. ఎన్. పి. వాసను-ఆనందవికటను, మదరాసు. ఎన్. వి. కొఠారి — సింధు అబ్జర్వరు, కరాచీ. ఎం. వాసుదేవు — ఈసంఘం కార్యదర్శిగార్లు మొదలైనవారు సభకు వచ్చారు.

చర్చింపబడిన అంశాలు

న్యూసుప్రింటు కాగితాలు విస్తారంగా [illegible] లభించుటలేదు. [illegible] దుబారు యింకా చాలా అధికముగానే వుంది. వెంకల్ల వీటినిగురించి యీ సంఘంవారు యిండియా ప్రభుత్వంవారి కిదివరకు వ్రాశారు. దానికి ప్రభుత్వంవారు జవాబు వ్రాశారు. ఈ విషయమును గురించి సభవారు సాకల్యంగా చర్చించారు.

భారత సంస్థానాల హిందూమహాసభ

మొదటి సమావేశం అక్టోబరులో జరుగుతుంది

బెంగుళూరు, జూలై 12:—

మైసూరు హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి యీలాగు ప్రకటించారు:—

భారత సంస్థానాల హిందూమహాసభ మైసూరు సంస్థానాలలో బెంగుళూరుకు 200 మైళ్ల దూరంలో తుంగభద్రానదీతీరంలో వున్న షిమోగాలో అక్టోబరు నెలలో జరుగుతుంది. ఈ సభకు అధ్యక్షత వహించడానికి ఢిల్లీలో నివసిస్తున్న జగలుకిషోరు బిర్లా గారున్ను దీనిని ప్రారంభించడానికి బొంబాయిలో నివసిస్తున్న భారత హిందూమహాసభ అధ్యక్షుడు వి. డి. సావర్కరుగారున్ను అంగీకరించారు అని మైసూరుసంస్థానం హిందూమహాసభ కార్యనిర్వాహకసంఘం అధ్యక్షుడు ప్రకటించారు.

మైసూరు హిందూమహాసభ కార్యసంఘ సమావేశం

బెంగుళూరు, జూలై 12:—

మైసూరు సంస్థానం హిందూమహాసభ కార్యసంఘ సమావేశం యీవాళ బెంగుళూరులో జరిగింది. ఈ సభలో యీక్రింది ఒక తీర్మానం చేశారు.

"అక్టోబరునెలలో షిమోగాలో భారత సంస్థానాల హిందూమహాసభల ప్రతినిధుల మొదటి సమావేశం జరుపుతుందని ప్రకటించిపున్నారు. ఇండియాలో యేయే సంస్థానాలలో హిందూమహాసభలు వున్నాయో ఆ సభలవారందరున్ను షిమోగా సభకు తమ ప్రతినిధులను ముఖ్యంగా పంపించవలెను. ఇప్పటి యుద్ధంవల్ల యిండియాకు మిక్కిలి గొప్ప ప్రమాదస్థితి కలిగేలాగు వుంది. సంస్థానాల అధిపతులకున్ను ప్రజలకున్ను యెల్లప్పుడు కూడా సామరస్యం వుండవలెను. మిక్కిలి ఉపద్రవకరమైన ప్రస్తుత సమయంలో యిట్టి సామరస్యం ముఖ్యంగా యేర్పడవలెను. గనక దీనిని స్థిరపరచడము చాలా అవసరమై వుంది.

562 సంస్థానాలలో ఎనిమిదికోట్లమంది ప్రజలు

ఇండియాలో ఉత్తరమున కాశ్మీరం నుంచి దక్షిణమున తిరువాన్కూరు వరకున్ను మొత్తం 562 సంస్థానాలు వున్నాయి. వీటిలో ఎనిమిదికోట్లమంది ప్రజ లున్నారు. బ్రిటిషు ఇండియాలో అన్ని రాష్ట్రాలలోను వున్న హిందువులున్ను అన్ని సంస్థానాలలోను వున్న హిందువులున్ను అధికమయిన ఐకమత్యమును కలిగివుండడం కూడా యిప్పుడు చాలా అవసరమే. ఇండియాలో ప్రజలందరున్ను కూడా సంపూర్ణమైన యేకీభావమును కలిగియుండవలెను. ఇండియా సంపూర్ణ స్వాతంత్ర్యం లభించవలెను. భారత రాజ్యాంగవిధానంలో సంస్థానాల భావిస్థితి నిర్ధారణకావలెను. సంస్థానాలలో ఆహారపదార్థాల సమస్యకూడా చాలా ఆందోళనమును కలిగిస్తున్నది. ఈలాటి అన్ని సమస్యలను గురించిన్ని యీసభలో సభ్యులందరున్ను కలసి ఆలోచిస్తారు.

నేటి సభలో కార్యసంఘమువారు షిమోగా సభకు సన్నాహక సంఘసభ్యులను యెన్నుకొన్నారు. దీనికి అధ్యక్షునిగా భద్రావళం చంద్రశేఖరయ్యగారినిన్ని మైసూరు సంస్థానపు హిందూమహాసభకు ప్రధాన కార్యదర్శిగా బెంగుళూరులో నివసిస్తున్న జి. వి. రామాచారిగారినిన్ని యెన్నుకొన్నారు.

ప్రచారం అసిస్టెంటు ఆఫీసరు

జోషువాకవిగారి నియామకం

మదరాసు, జూలై 14:—

శ్రీ జి. జోషువాకవి గారు మదరాసు యుద్ధప్రచారకార్యాలయమునందు అసిస్టెంటు హాంసు పబ్లిసిటీ ఆఫీసరుగ నియమింపబడిరి. అరవపాటలు వ్రాసే కె. ఎం. బాలసుబ్రహ్మణ్యంగారు ప్రొవిన్షియలు ఆఫీసరుగ నియమింపబడిరి.

కొత్త సభ్యులు

మదరాసునగరంలో వెలువడుచున్న ఆంధ్రపత్రిక సింహళంలో వెలువడుచున్న సిలోను డెయిలీ న్యూసుపత్రిక యీ రెండు పత్రికలకు కూడా యీసంఘంలో సభ్యత్వం వుండవలెనను వుపపాదన ఆమోదించబడింది.

స్థాయిసంఘ సభ ప్రారంభమైంది

బొంబాయి, జూలై 14:—

భారత పత్రికల సంపాదకుల స్థాయిసంఘ సభ యీవాళ పొద్దున్న బొంబాయిలో ప్రారంభమయింది. మదరాసులోని హిందూ దినపత్రికకు అధిపతియున్ను యీ సంఘానికి అధ్యక్షున్ను అయిన కే. శ్రీనివాసన్ గారు అగ్రాసనాసీనులైనారు.

స్థాయిసంఘంవారి సభ ఆఖరుసారి జరిగిన పిమ్మట చేయబడిన పనినిగురించి శ్రీనివాసన్ గారు సభలో వుపన్యసించారు. తరువాత కన్వీనరు తన నివేదికలను సమర్పించారు. పిమ్మట సభ్యులు చర్చించారు.

మిల్లు స్టాండర్డు బట్టలు

14 రకాలు విక్రయించబడును

మదరాసు, జూలై 14:—

త్వరలో రాష్ట్రములో పలుతావులందు విక్రయింపబడనున్న మిల్లు స్టాండర్డు బట్టలలో 14 రకాలు లుండును. వాటికి యీదిగువ ధరలు నిర్ణయింపబడినవి:—

తొక్కాగుడ్డలు — 14 × 14 నెంబరు నూలు 38 గజాల తాను 43 అం. వెడల్పు రూ 24-11-0; 39 అం. రూ 22-7-0; 35 అం. రూ 20-2-0; 27 అం. రూ 15-9-0 20 × 30 నెంబరు 38 గజాలతాను 49 అం. వెడల్పు రూ 21; 48 అం. 18-7-0; 39 అం. 16-12-0. 35 అం. రూ 15-1-0; 27 అం. 11-10-0. 40 × 40 నెంబరు 38 గజాలతాను 49 అం. రూ 23.

పంచెలు — 20 × 30 నెంబరు నూలు 49 అం. పడిగజాలచాపు రు 5-11-0. అంచు ½ అం. అంచు రు 5-12-0.

చీరలు — 44 అం. వెడల్పు 7 గజాలు ½ అంచు రూ 3-11-0. 1 అం. అంచుకి రూ 3-12-0.

అన్ని వస్త్రాలు కొంతకాలం కోరారంగు తెలుపులో నుండును.

ఆడిటరు పరీక్షలు

ఉత్తీర్ణులైనవారు

ఈ క్రింది నెంబర్లవారు గత ఏప్రిలులో జరిగిన ఆడిటరు సర్టిఫికేటు మొదటి పరీక్షయందు ఉత్తీర్ణులైరి:—

188 245 2 3 307 278 274 164 59 157 322 165 190 12 166 162 167 170 137 62 298 139 36 319 202 141 156 204 24 184 117 42 236 55 22 152 20 33 17 26 146 52 147 209 116 19 90 318 210 211 212 214 109 4 218 25 7 277 255 299 233 257 300 263 242 180 289 294 235 250 268 303 53 104 223 120 285 8 115 29 286 308 258 232 187 21.

సంతమాగులూరు రైలు ప్రమాదం

80 మంది గాయపడిరి

మదరాసు, జూలై 14:—

సంతమాగులూరు రైలుప్రమాదంలో 21 [illegible] కాగా, సుమారు 80 మంది గాయపడినట్లు ప్రభుత్వంవారికి రిపోర్టువచ్చెను. ఇంకను రైలుపెట్టెలు ఎత్తివేయలేదు. అని తీసివేసినపిదప ఏమనుపడునో. రైల్వేఅధికారులు ప్రమాదకారణంబుగూర్చి విచారణ ప్రారంభించినట్లు తెలియుచున్నది.

మదరాసు ఇంటిపన్ను

మదరాసు కార్పొరేషనువారి అభిప్రాయం 1942-43 సంవత్సరంలో మొదటి అర్ధ సంవత్సరంతాలూకు పన్నులు ½ వంతు తగ్గించమని కోరిన నరభాస్తులకు 1943 సెప్టెంబరు ఆఖరువరకు అంగుకొని విచారించవచ్చు ననియు బాకీలను 1944 మార్చి లోగా వసూలుచేయవచ్చు ననియు ప్రభుత్వంవారు అంగీకరించిరి.

బి. జె. కిరామశెట్టిగారు, మైదాపేట బెంచికోర్టు అధ్యక్షులుగ [illegible] నియమింపబడిరి.

ఉద్యోగులమార్పులు

కె. రాజరత్నంగారు, విజయనగరం స్పెషలుడిప్యూటీ కలక్టరుగ నియమింపబడిరి.

రావ్ బ॥ ఎ. లక్ష్మీనారాయణరావు గారు, రోడ్లశాఖ పరిశోధకుడుగ [illegible] ఇంజనీరు ఉద్యోగకాలం జులయి 11 నుండి యింకో ఆరుమాసాలు పెంచబడెను.

లెఫ్. కర్నల్. ఎం. బి. హ్యాట్సు గారు ఎలెక్ట్రికల్ చీఫ్ ఇంజనీరు 1 నెల సెలవు పొందినందున, వారిస్థానే టి. కే. మిర్చందానీగారు నియమింపబడిరి.

మదరాసు శాసనసభ్యత్వమునకు శ్రీ సిద్ధె రంగయ్యనాయుడుగారు (సం. ఎల్. ఎ. సెంట్రలు) రాజీనామా నిచ్చిరి. ఆస్థానమునకు తిరిగి ఎన్నిక జరుగును.

నవ్యకళాసరస్వతి ఆంధ్రనాటకసభ

మైసభవారు రేపు 15 వ తేదీ సాయంకాలము 6 గంటలకు విక్టోరియా పురమందిరమున కవిరాజు డైరెక్టరు శ్రీ వై. వి. రావు గారి సమక్షమున 'శ్రీకృష్ణ తులాభారం' నాటకమును తెలుగులో ప్రదర్శించెదరు.

స్పెషల్ పోలీసు ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, జూలై 12:—

బ్రిటిషు ఇండియాలో సెంట్రల్ గవర్నమెంటుశాఖలు విషయములో జరుపబడిన నేరాలను విచారించుటకు ప్రత్యేక పోలీసు దళ్యమును నియమించుటకు ఒక ఆర్డినెన్సు ప్రకటించబడినది. మామూలు పోలీసుల వెంటే అధికారాలే వీరికి ఉండును. సెంట్రల్ గవర్నమెంటు తాలూకు శాఖలకు సంబంధించిన నేరాలే వీరు విచారిస్తారు. వీటిని స్పెషల్ పోలీసు (వార్ డిపార్టుమెంటు) వారు పట్టుకుంటారు.

సింధు అసెంబ్లీ ముస్లింలీగు పార్టీ

మంత్రులపై విశ్వాస ప్రకటన

కరాచీ, జూలై 13:—

సింధు అసెంబ్లీలో నిన్న మంత్రివర్గానికి ప్రతికూలమైన ఒక తీర్మానమునకు అనుకూలంగా సభ్యులలో హెచ్చుమంది వోటు చేశారు. ఆ తీర్మానం నెగ్గింది. దీనిగురించి ఆలోచించడానికి యీవాళ సింధు అసెంబ్లీ ముస్లింలీగు పార్టీసభ జరిగింది.

ఈసభలో యీక్రిందిగా ఒక తీర్మానమును చేశారు.

"నిన్న అసెంబ్లీలో ఒకతీర్మానం ఆమోదించబడడంవల్ల నియమావళికి సంబంధించిన యెట్టి విషమస్థితియున్ను కలుగలేదు. ఈ పార్లమెంటులో ముస్లింలీగు పట్లను అసెంబ్లీ ముస్లింలీగు పార్టీపట్లను కూడా సంపూర్ణమైన విధేయతను కలిగివున్నారు. మంత్రివర్గం మీద సమిష్టిగాను మంత్రులలో ప్రతివ్యక్తి మీదను యీ సభ వారికి సంపూర్ణమైన విశ్వాసంవుంది. ఈ సభవారు సంపూర్ణమైన ఐకమత్యమును కలిగి వున్నారు. నిన్నను అసెంబ్లీలో ఆ తీర్మానం ఆమోదించబడడంవల్ల దానిని రాజకీయమైన ఒక గొప్పసాధనంగా వుపయోగించుకొనడానికి ముస్లింలీగుకు ప్రతికూలురైనవారు ప్రయత్నిస్తున్నారు. ముస్లింలీగుపార్టీలో చీలికలు కలిగాయి. ఈ పార్టీవారికి మంత్రుల మీద విశ్వాసములేదు అని వారు అసత్యమైన కల్పనలను చేసి ప్రచారము చేస్తున్నారు. ఇది సర్వాబద్ధము. భూమిశిస్తును హెచ్చించడమును గురించి సంబంధించిన సూచనలను గురించి తాము యింకా చాలా బాగా ఆలోచించడానికి మరి కొంత కాలవ్యవధివుండవలెను. ఈలాటి వ్యవధివుంచేటిని గురించి తాము పూర్తిగా ఆలోచించి తమ అభిప్రాయాలను అసెంబ్లీలో తెలుపడానికి వీలుగావుంటుంది. అనే అభిప్రాయంతోనే ముస్లింలీగుపార్టీకి చేరినవారొకరు ఢిల్లీ అసెంబ్లీలో ఆ తీర్మానమును వుపపాదించారు. ఈ వుద్దేశంతోనే ముస్లింలీగు పార్టీవారు పెక్కుమంది దీనికి అనుకూలంగా వోటుచేశారు." వీరికెవరికిన్ని మంత్రివర్గం మీద సమిష్టిగాను వ్యష్టిగాను కూడా అవిశ్వాసం లేదు." (అ. ప్రె.)

రెగ్గా, అగస్టానగరాల ఆక్రమణ

(1-వ పేజి తరువాయి)

నాలు శత్రువిమానాలను పడగొట్టినవి. ఈ సంఘర్షణలో శత్రువిమానాలకు అధికముగు నష్టము కలిగినది. 28 శత్రువిమానాలు 11 మన విమానాలు ఈ సంఘర్షణలో నష్టమైనవి.

సార్డీనియాపై దాడి - శత్రునౌకానష్టం

సార్డీనియాపై మిత్రవిమానాలు దాడిసలిపినవనియు, విమానములనుండి వేయబడిన బాంబుల ఫలితంగ ఆప్రాంతంలో నున్న రెండుశత్రువు రక్షకనావలు తెగులబడినవనియు మరియొక నావకు దెబ్బ తగిలినదనియు రెండు సీప్లేనులు ధ్వంసమైనవనియు ప్రకటింపబడినది. శత్రుసేనలతో నిండిన రెండునావలు టార్పెడో ప్రయోగం ఫలితంగ నష్టమైనవి.

ట్యూరిన్‌పై దాడి

ట్యూరినునగరముపై మిత్రవిమానాలు దాడి సలిపిన వనియు శత్రుస్థావరములపై బాంబులువేయబడుటవల్ల అధికమగునష్టము కలిగినదనియు ప్రకటింపబడినది.

4 వేలమంది ఖైదీలు

12 వ తేదీని జరిగిన పోరాటంలో 4000 మంది శత్రుసైనికులు ఖైదీలుగ పట్టుబడిరనియు తూర్పుప్రాంతాన శత్రు ప్రతిఘటన పూర్తిగ అంతరించినదనియు నేటిదినం ఉదయం ఆల్జియర్సు రేడియోద్వారా ఒక ప్రకటన గావింపబడినది.

సేనలను తెచ్చిన నావలు

సిసిలీదండయాత్రకై సేనలను తెచ్చిన నావలు సురక్షితప్రదేశములకు పంపబడినవని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. సిసిలీసముద్రప్రాంతము లందు శత్రువిమానాల అపాయం అధికమగుటచేత ఈ నావలు ఇతరప్రాంతాలకు పంపబడినవి.

సిసిలీ ప్రజల వైఖరి

మిత్రసేనలు సిసిలీపై దండయాత్ర ప్రారంభించుట సిసిలీప్రజలకు అత్యధికమగు సంతోషమును కలుగచేసినట్లు వార్తలు వచ్చినవి. సిసిలీప్రజలు మిత్రసేనలకు స్వాగతమిచ్చుటతో తృప్తి నొందక ఇతరవిధములు కూడ అనుకూల్యమును సహాయము నొసగుచున్నారు. మిత్రసేనలు ముందుకు [illegible] ఈ పర స్పర సహకార స్నేహభావములు వృద్ధి చెందగలవని తోచుచున్నది. ఇటలీ విముక్తికై మిత్రసేనలు సంకల్పించుకొనిన కార్యవిధానం క్రమక్రమంగ అమలులోనికి వచ్చినప్పుడు అన్నిస్థలాలలో కూడ ఇట్టి సన్నివేశము ఏర్పడునని చెప్పవచ్చును. ఈ పరిణామం ఆక్సిసుశాజ్యాలకు ప్రక్కలో ముల్లువలె నుండగలదు.

ప్రకటనలు

తెనాలి తాలూకా తెనాలి గ్రామ

కాపురస్థురాలు పెద్దిభట్ల లక్ష్మీనరసింహ్వాం గారి భార్య వెంకటసుబ్బమ్మ అనే నేను నా భర్తగారు వ్రాయించియిచ్చిన విల్లులోని అనుజ్ఞప్రకారం పెద్దిభట్ల సత్యనారాయణను మేజరైన దత్తునిగాను పెంచుకున్నాను. ఎప్పుడు కాలమందు తెనాలి గ్రామములోని యిల్లు, కొంత భూమి నాకు పెంపులానున యేర్పాటు చేసుకున్నాను. సదరు యింటిలో సదరు యేర్పాటు ప్రకారం అతను వచ్చి కాపురముండే యన్నవుండేలాగున్నా అమ్ముకొనే అప్పుకొనే హక్కులు వగైరాలు కొని నాకు లభ్యపడ్డినాడు. కాబట్టి కొనువారు నష్టపడుదురనిన్ని, నేను ...

పెద్దిభట్ల వెంకటసుబ్బమ్మ ... 11-7-43

మద్రాస్ & సదరన్ మహరాటా రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లండులో స్థాపితము)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారి ... 1943 ... 1945 ... 31 ... 97000 టన్నులు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, రాయపురం.

మద్రాసు 9-7-43

కర్నూలులో ధాన్యానికి కష్టాలకు అగచాట్లు

ధర్మవరం ప్రాంతాన పంటల స్థితి

సేవదారి అకులు ఆహారమైనవి

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, జూలై 11:— ఈ పట్టణములో మూడు నెలల క్రితం జరిగిన లూటీల పిదప పరిస్థితులు నేటికి వరకు సామాన్యస్థితికి రాలేదు. బజారులో బియ్యము అమ్ముటకు 15 స్థలములు ఉండి నప్పటికిన్ని అచ్చట ప్రస్తుతం 23 సంచులే విక్రయింపబడుచున్నందున ప్రజలకు కావలసినన్ని బియ్యము దొరుకుటలేదు. యింతకు పూర్వం అన్ని దుకాణములలో 45 బస్తాలు అమ్మబడుచుండెడివి. ప్రతి శనివారం మాను కోఆపరేటివ్ స్టోర్సులో బియ్యము ప్రతి ఒక్కరికి ఒక రూపాయికి మించకుండా అమ్మబడునని అప్పటున్న ప్రకటన తెలుపుచున్నప్పటికిన్ని మొన్న టిదినం మాత్రం కొందరికి 4 అణాలు, మరికొందరికి ...

జొన్నలు

వంటచెరుకు

ధర్మవరంలో వర్షాభావంవల్ల పంటలకు నష్టం

పశువుల దుస్థితి

బియ్యం లెవి

తాడేపల్లిగూడెంలో బజారులో పశువులకు జాడ్యం

వినుకొండ ప్రజలకు ఆకులు, దుంపలు, ఆహారం

వినుకొండ, జూలై 10:— ఈ తాలూకాయందు బీదవారికి రాగులు, జొన్నలు దొరకకుండున్నాయి ...

బొమ్మపట్నంలో బియ్యం ...

పెనుకొండలో సివిల్ ...

బియ్యం

అప్పాపురం ప్రాజెక్టు గ్రామములకు వరదలు

కిరసనాయిలు లేదు

ఈ పశువులను ఏమి చేయుదురు?

విస్సర్లలో మశూచికము

మనియార్డరుసొమ్ము అపహరణం

పోస్టు జవానుకు శిక్ష

బరంపురంలో క్విన్‌సన్ దొంగతనం కేసు

అరుంగులంకంద్రిక బందిపోటులో అరెస్టు ...

ఆంధ్రాయుర్వేద వైద్యమండలి అధ్యక్షుల ప్రచారము

ఆంధ్రకాంగ్రెస్ ...

శ్రీ సూరంపూడి శ్రీహరిరావు విడుదల

తాడేపల్లిగూడెం, జూలై 12:— శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారు యీ నెల 10-వ తేదీ వుదయం కడలూరు జెయిలు నుండి విడుదలై ఆదివారం రాత్రికి యింటికి చేరినారు. ఆరోగ్యముగా నున్నారు. జైలులో మానవ జీవనచరిత్ర అను గ్రంథమును యింగ్లీషులో రచించిరి. అది ప్రస్తుతము జైలుశాఖవారి పరిశీలనములో నున్నది. దానిని కొలదికాలములో ప్రకటింప ఉద్దేశించుచున్నారు. (స్వ. వి.)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 14:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్స్ కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెండికాపప్పు ఆఫీసురకం

,, ,, ,,	85-0-0	86-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి) పెద్దరకం		స్టాకులేదు
ఎక్స్ పెల్లర్	159-0-0	160-0-0
కొంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		16-12-9
ఆముదము (మిల్ డెలివరీ) ఎక్స్ పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	210-0-0	214-0-0

పత్తి

కాన్పూరు	43-15 3	46 5 9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 14 — 1-0 గం.

సవరను 1-కి	(టోకు ధర)	57-0-0
సవరను 1-కి	(చిల్లర ధర)	57-4-0
పెట్లా బంగారు	(తులం)	79 8-0
గోల్డు మూసా తులము 1-కి		78-8-0
సీమవెండి తులము 100-కి	(రెడీ)	119-8-0
వెండి తులం	1-కి	1-3 6

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, జూలై 14:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	42-0-0
జపాను రేయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) జోడి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రేయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	18-0-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	11-12-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	22-8-0
80 నెం (5 పౌనులు)	32-8-0

(కోయంబత్తూరు మిల్లునూలు)
మదరాసు ధరలు

20 కాచ్చిన్ (10 పౌ॥ కట్ట)	16-8-0
20½ కంఠీరవ (10 పౌ॥ కట్ట)	18-0-0
40 నెం కామధేను (10 పౌ)	22-4-0
40 నెం కాంచన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	24-0-0
60 నెం కావేరి	28-0-0
60 నెం ధనలక్ష్మి (5 పౌ)	స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	,,
80 నెం.	37-0-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
26 నెం (10 పౌ)	20-0-0
30 నెం ,,	21-0-0
32 నెం ,,	21-4-0

అఖిలభారత వాతావరణం

పూనా, జూలై 14:—

(1) అత్యధిక (2) అత్యల్పము (3) గడచిన 24 గంటలలో వానయొక్క వివరాలు జూలై 10 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువ ప్రకటించబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	89	77	0 1
బొంబాయి	79	74	6 0
కలకత్తా	93	81	0.3
కాన్పూరు	92	79	0.
కటకం	87	70	0 3
డార్జిలింగ్	67	58	—
ఢిల్లీ	97	81	0
డేరా ఇస్	88	69	7 7
జకోబాబాద్	111	88	0
కరాచి	88	82	0
లాహోరు	105	87	0
లక్నో	92	78	0
మదరాసు	88	80	0
నాగపూరు	79	69	1.2
పాట్నా	89	72	0.4
పెషావరు	108	88	0
షిల్లాంగ్	75	66	0.1
సిమ్లా	72	58	0.5

నోటీసు

జమ్మి వెంకటరమణయ్యా అండ్ సన్సు, కుంభకోణం.

ఈ దిగువ పట్టణములకు విచ్చేయు మా ప్రతినిధిని శిశువుల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధుల నిమిత్తం ఆయా స్థలములలో సంప్రదించవచ్చును.

హైదరాబాదు	1943 జూలై 14, 15	మెసర్సు రోహిత్ బ్రదర్సు, కెమిస్టుస్ & డ్రగ్గిస్టు
హనుమకొండ	1943 జూలై 16	మెసర్సు మెడికల్ స్టోర్సు.
వరంగల్	1943 జూలై 17, 18	ఎ. ఎస్. కేదారిగారు ... రంగయ్య గారు.
ఖమ్మంమెట్టు	1943 జూలై 19	మెసర్సు ... రామకృష్ణయ్య & సన్సు. లేక మెసర్సు కాకేటి బాలయ్య & సన్సు.

సంప్రదింపు కాలం: ఉ॥ గం. 9 నుండి మ॥ గం. 12 లవరకు, సా॥ గం. 4 నుండి గం. 6 లవరకు.

మలా సింధుశాఖలో నౌకాయుద్ధం

4 జపాను యుద్ధనావలు ముంచివేయబడెను

లండన్, జూలై 13:— నైరృతి పసిఫిక్కు సముద్రప్రాంతంలో కూలాసింధు శాఖలో జరిగిన నౌకా యుద్ధంలో ఒక జపాను క్రూయిజరు నావయున్నూ 3 డెస్ట్రాయరు నావలున్నూ ముంచివేయబడెను. మరొక రెండు జపాను డెస్ట్రాయరు నావలు బహుశః ముంచివేయబడి యుండును. ఎనోగాయి, ఇన్లి, కాయిరోకో అను ప్రదేశాలమధ్య గ్రాగను ద్వీపకల్పంలో ఉన్న జపాను సేనవలుపై ఫిరంగుల మొట్టు కింపబడి నాశనము చేయబడెను.

మిత్రవిమానాలు రాబౌలుమీదను లాకునీ మీదను రాపోపానిమీదను రాత్రి దాడిచేసెలి ఆ రాత్రి విమానాశ్రయము మీద 25 టన్నులకు పైగా బాంబులను వేసెను.

సర్ విజయగారి సంచారం

విశాఖపట్నంలో పౌరసభ

విశాఖపట్నం, జూలై 12:— "రాయలసీమ క్షామబాధా నివారణకు గాను నిధిని వసూలుచేయుటకై" ఆంధ్ర రాష్ట్రసంచారం ప్రారంభించిన ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ విజయనగరం మహారాజకుమార సర్ విజయా గారు ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ నన్నేటి సత్యనారాయణ, కోశాధికారి శ్రీ నరసింహ దేవర సత్యనారాయణ గార్లతో విజయనగరంనుంచి కారులో నిన్న మధ్యాహ్నం 12 గంటలకు విశాఖపట్నం విచ్చేసి, దివాన్ బహదూర్ శ్రీ మంగ్యాసుల శ్రీరామమూర్తి బి. ఎ. బి. యల్ గారి ఆశ్రమంలో బసచేసిరి.

పౌరసభ

నిన్న సాయంత్రం 6 గంటలకు పౌర ప్రముఖులు, న్యాయవాదులు మున్నగు వారితో కూడిన సమావేశమున "రాయలసీమ కరువు నివారణనిధికై శ్రీ సర్ విజయాగారి విజ్ఞప్తి గావించుచు, "రాయలసీమ సోదరులకు కూడు, నీరు లేక మహాకష్టపడుచున్నారనియు, ...

పస్తు అయినాయుండి స్వేచ్ఛ కోరుతారు

(1-వ పేజి తరువాయి)

యుద్ధద్రవ్యాలను అందజెయ్యలేం. బర్మా పతనంవల్ల బర్మారోడ్డు మూతపడ్డదిగదా. అంతకుపూర్వం పంపదలచుకున్న సహాయం కూడా సరిగ్గా చేరలేదనేది నిజం. ఆ విధంగా ఆంగ్లో-అమెరికన్ సంప్రదింపులలోనూ, వ్యాపార సన్నాహాలలోనూ చైనా పాల్గొనకుండా చేసి, వాషింగ్టనుపై వారి ఆక్రమణ మొదలటానికి కారకులమయ్యాం. చైనా కాళ్ళ వెల్లబడేసిచ్చాం. అధికారులు ఎంతకాదన్నా అమెరికా రాజధానినగరంలో ఉండే చైనా మిలిటరీ రాయబార వర్గ సంచారణం యొక్క అంతరార్థం తెలుస్తూ ఉంటుంది. మనలో వాళ్ళ కున్న విశ్వాసం ఎట్లా జారిపోతోందో తెలుసుకోవాలంటే ఇద్దరు చైనావాళ్ళు మాట్లాడుకుంటూంటే వినాలి. మనల్ని వాళ్ళు మనుష్యుల్నిగా పరిగణించటంలేదు. ...

మా రఫు దానిది.

ప్రపంచస్వాతంత్ర్యంకోసం మనం ప్రతిజ్ఞ బూనాలంటే మనకు గల కొన్ని దురభిప్రాయాలను త్రెంచివేసుకోవాలి. అంతేగాక అర్థబానిసత్వ అవస్థలోనున్న మన నీగ్రోలను ఉద్ధరించక మనం ప్రపంచానికి స్వతంత్రతా న్యాయం నేర్పలేము. ... అయినా ఆశాభంగం లేదు.

ఇంగ్లండుతో కలిసికట్టుగా "ప్రజాస్వామ్యం" అంటూ నిజముగా నమ్ముతాం. ...

స్వాతంత్ర్య మననేమి?

స్వాతంత్ర్య మన దాని అర్థమేమి? మనకందరికి తెలిసే ఎవరి బ్రతుకువారు బ్రతుకుటకు ఎవరిచర్యల వారు పాలించుటకు ఏర్పడిన స్వాతంత్ర్యము అవసరము. దానినందరూ పాటించినపుడే దానిస్వారస్యము. సర్వప్రజలకు స్వాతంత్ర్యము ఉండవలెననిన సర్వుల సహకారము అగత్యము. వివిధకులములు మతస్థులు, జాతులు సహకారమెట్లా సాధ్యమో అట్లే ప్రపంచస్వాతంత్ర్యమునకు గూడా అంతర్జాతీయ సహకారము ముఖ్యము.

సర్వసమత్వం

ఈ యుద్ధము ప్రజాయుద్ధమనీ స్వతంత్ర యుద్ధమనీ పిలువబడు యుంకు సర్వుల సహకారము అర్థించవలెను. అందరూ స్వతంత్రులైనపుడే అట్టి సహకారము అందవలెనంటే యగుట. అట్టి ప్రపంచములో యుద్ధము సామాన్యముగ వచ్చు అవకాశమే ఉండదు.

ప్రస్తుత ప్రపంచస్థితి ఇట్లున్నంతవరకూ యుద్ధముపై యుద్ధమువచ్చుచునే యుండును ఇదియే ఆఖరుయుద్ధమని నమ్మరాదు. ...

అన్నిటికి మిన్న

ఇప్పటికిని మించినది లేదు. అందరికీ ఒక త్రాటిపై నడువవలెనా, ...

ఆంధ్రదేశంలో పాకిస్థాను లేనేలేదు

కాకినాడ, జూలై 14:— నిన్న సాయంకాలం పి. ఆర్. కాలేజీలో జరిగిన సభలో ఒకరు పాకిస్థానును గురించి సర్ విజయగారి నడిగారు. దానికి సర్ విజయగారీలాగు జవాబుచెప్పారు.

పాకిస్థాను స్కీమును గురించి చర్చించుటకు నే నంగీకరించను. నాకు తెలిసినది ఒక్కస్థాను మాత్రమే వుంది. ఆంధ్రులందరున్నూ కూడా సంపూర్ణ సౌఖ్యమును కలిగివుండవలెను నాకు తెలిసిన స్థాను. ఆంధ్రులందరున్నూ కూడా జాతి మత విభేదాలతో నిమిత్తంలేకుండా ఆంధ్రమహాసభలో చేరదానికి అర్హులే. ఆంధ్రులలో ఏవిధమైన భేదములనుకూడా ఆంధ్రసభ పాటించదు. ఆంధ్రదేశంలోవున్న అన్ని మతాలవారున్నూ కూడా సోదరులే. గనుక ఆంధ్రదేశంలో పాకిస్థాను స్కీము లేనేలేదు. ఆంధ్రులలో అన్ని మతాలవారున్నూ కూడా ప్రత్యేకాంధ్రరాష్ట్రమును మనఃపూర్వకముగా కోరుతూనే వున్నారు. (స్వ. వి.)

సంతకము చేసినవారు

ఈ ప్రకటనలో ఇండియా మెట్రపాలిటన్ ఛాను (కలకత్తా) మద్రాసు బిషపు మైకేలు సేవనర్ క్రిస్టియను కాన్ఫరెన్సు మాజీ కార్యదర్శి హడ్జి, మద్రాసు క్రైస్తవ మహిళాకళాశాలకు చెందిన ఎలినార్ రికెట్సు, ఢిల్లీ కేంబ్రిడ్జి మిషనుకు చెందిన క్రిస్టాఫర్ రాబిన్‌సన్ పూనా నర్సి అఫ్‌సాక్రెడ్‌హార్టుకు చెందిన జేన్ ఆర్‌పాటు, పూనా, బొంబాయి, నాగపూరు, బరోడా, బెంగుళూరు సికంద్రాబాదు మున్నగు ప్రదేశముల మిషనరీలు మొత్తం 25 మంది సంతకములు చేసియున్నారు. (అ. ప్రె.)

సవరణ

ది 13-7-43 'ఆంధ్రపత్రిక' (2-వ పేజి 7-వ కాలం)లో ప్రచురించిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క గత అర్ధసంవత్సరపు వ్యాపారపు అంకెలలో రు 401314 లు అనుచోట రు 41,01,314 లు అనియూ, రు 3,26,654 లు అనుచోట రు 32,60,654 లు అనియూ చదువుకొనవలెను.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.